
# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 17 సెప్టెంబరు, 2026 | పేజీలు :06


## సామాన్యుల నడ్డి విరిచేలా యుపిఐ చార్జీల భారం




వివరాలు మెయిన్‌లో...

### భూమి,భుక్తి,వెట్టిచాకిరి విముక్తి కోసం..
# మట్టి మనుషుల తిరుగుబాటే సాయుధ పోరాటం



సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నల్లు సుధకర్ రెడ్డి

**ప్రజాపక్షం/మరిపెడ:** భూమి,భుక్తి,వెట్టి చాకిరి విముక్తి కోసం మట్టి మనుషుల తిరుగుబాటే కమ్యునిష్టుల నాయకత్వంలో సాగిన సా యుధ పోరాటమని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధకర్ రెడ్డి అ న్నారు.మరిపెడ మండల కేంద్రంలో బుదవారం సిపిఐ ఆధ్వర్యంలో జ రిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 78వ వార్షికోత్సవాల సం దర్భంగా అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అ ర్పించి సుధకర్ రెడ్డి మాట్లడుతూ,దొరలు,భూస్వాములు,జాగిర్ధారుల, రజాకార్ల దాష్టికాలకు వ్యతిరేకంగా,భూమికోసం,భుక్తికోసం,వెట్టి చా కిరి విముక్తి కోసం కమ్యూనిస్టు నాయకులైన రావి నారయణ రెడ్డి, బద్దం ఎల్లరెడ్డి,ముగ్దుం మొయినుద్దిన్‌ల పిలుపుతో ఎర్రజెండా నాయకత్వంలో కొనాసాగి 10 లక్షల ఎకరాల భూమిని పంచి,మూడువేల గ్రామలను విముక్తి చేసి,వేలాది కామ్రేడ్స్ త్యాగాల ఫలితంగా నాటి నిజాం రాజు తోక ముడిచే సందర్భంలో భారత సైన్యాలు రావడంతో హైదారాబాదు రాష్ట్రం భారత్‌లో విలీనం అయినది అనేది చారిత్రక సత్యమని,దీనిని మసి పూసి మారేదు కాయలు చేసే విధంగా సాయుధ పోరాటంతో సంబంధం లేని బిజెపి లాంటి కుహన శక్తులు ముస్లిం రా జు మీద హిందువుల పోరాటంగా చిత్రికరించే ప్రయత్నలు చేయడం ప్రగతిశీల శక్తులు తిప్పికొట్టాలనీ పిలునిచ్చారు.నాటి సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చి సాయుధ పోరాట స్మారక చిహ్నం ట్యాంకుబండు పై ఏర్పాటుచేయాలనీ,సెప్టెంబర్ 17న విలీనదినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వాహించాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ,జిల్లా కైన్సిల్ సభ్యులు అబ్దూల్ రషిద్,తురక రమేష్,అంజి ,వీరేందర్,వె ఒకన్న,నర్సయ్య,వెంకన్న,కలగురనాగారాజు, యుగేందర్, హన్మంతు,రమేష్,తదితరులుపాల్గొన్నా రు.

# గణేష్ నిమజ్జనంలో అపశృతి
### గణేష్ నిమజ్జనంతో ఆరుగురివిద్యార్థుల మృతి

**ప్రజాపక్షం / సంగారెడ్డి:** గణేష్ నిమజ్జనంలో అపశృతి చోటుచేసుకుంది .ఈ సంఘటనలో గణేష్ నిమజ్జనంతో ఆరుగురివిద్యార్థులు మృతి చెందారు. పటాన్‌చెరు మండలం పెద్దకంజర్ల గ్రామములో బుదవారం జరిగిన సంఘటనలో గణేష్ నిమజ్జనం కార్యక్రమంలో ఆరుగురువిద్యార్థులు మృతి చెందారు. వీరంతా శిరీష్ చారిటెబుల్ ట్రస్టుకు చెందిన విద్యార్థులు నిమజ్జనం చేస్తుండగా ఆరు మంది విద్యార్థులు మృతి చెందారు. వీరు నర్సింలు, ఉదయ్ కుమారు , సిద్దార్థా ,శ్యామ్ కిరణ్, గా గుర్తించారు.వీరి మృతి దేహాలను పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తే ప్రజలు క్షమించరు



మెయిన్‌లో...

# వేగవంతంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్ట్ టెండర్ ప్రక్రియ
### కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, కమిషనర్ వెంకనతో మాట్లాడిన సిడిఎంఎ



**ప్రజాపక్షం/హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ మహా నగరానికి సంబంధించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ప్రాజెక్ట్ కు టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర సిడిఎంఎ డాక్టర్ టి.కె శ్రీదేవి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి గ్రేటర్ వరంగల్ మహా నగరంలో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబంధించిన డిపిఆర్ సంబంధిత అంశాలు, టెండర్ ప్రక్రియ, పనులు చేపట్టే విధానంపై వీడియో కాన్ఫరెన్స్ ను నిర్వహించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, కమిషనర్ టి. వెంకన్న, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిడిఎంఏ డాక్టర్ టి.కే శ్రీదేవి మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలో నిర్మించే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ కు రూపొందించిన డిపిఆర్ కు సంబంధించిన అన్ని అంశాలను సమగ్రంగా క్రోడీకరించి, అవసరమైన ప్రక్రియలను పూర్తి చేసి 15 రోజుల్లోగా టెండర్ ప్రక్రియను పూర్తి చేసి పనుల వేగవంతానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు సంబంధించి టెండర్ల ఆహ్వానానికి చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఇం దుకు అవసరమైన ప్రక్రియను వేగవంతం చేయనున్నట్లు సి డిఎమ్ఏకు వివరించారు. ప్రాజెక్టుకు సంబంధించి ఏవైనా ఇ బ్బందులు ఉన్నట్లయితే వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలియజేశారు.ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ ము న్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ రాజ్ కుమార్, ఈఈ రవికుమార్, సిపిఓ రవీంద్ర రాడేకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కనువిందు చేస్తున్న కేదార్‌నాథ్ గణేష్ మంటపం
### హిమాలయాల నుండి చిల్వర్‌కు తరలివచ్చిన కేదారేశ్వర గణపతి


**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** హిమాలయాల్లో కొలువైన 12 జ్యోతిర్లింగాల్లో ఒకటైన శ్రీ కేదారనాథుని దివ్య ధామాన్ని తలపిస్తూ... శివుని ముద్దు తనయుడు, తొలి పూజలు అందుకునే గజాననుడు చిల్వర్ గ్రామంలో కొలువుదీరాడు. అల్లాదుర్గం మండలం చిల్వర్ గ్రామంలో భజరంగ్ దళ్ గణేష్ మండలి యువకుల భక్తి భావం, అకుంఠిత దీక్షతో ఏర్పాటు చేసిన ఈ కేదారనాథ్ నమూనా వినాయక మండపం భక్తులకు దివ్య అనుభూతిని కలిగిస్తోంది.

**శివయ్య చెంత గణపయ్య**

వెనుక తెల్లని మంచు కొండలు, మధ్యలో ఓం కార నాదం, పైన బంగారు కలశాలతో కూడిన కేదారేశ్వర ఆలయ గోపురం, ఆ గోపురం కింద సింహాసనంపై ఆసీనుడైన బొజ్జ గణపయ్య, ఈ దృశ్యాన్ని చూస్తుంటే సాక్షాత్తు కైలాసంలో గణపతిని దర్శించుకున్న అనుభూతి కలుగుతోందని భక్తులు పరవశించిపోతున్నారు. మండపం ముందు ఇరువైపులా జై శ్రీరామ్ అంటూ చేతిలో గదను ధరించిన ఆంజనేయ స్వామి కాషాయ జెండాలు రెపరెపలాడుతూ భక్తి వాతావరణాన్ని మరింత ఇనుమడింపజేస్తున్నాయి. లోపల రంగురంగుల పట్టు వస్త్రాల్లో, పూల మాలలతో దేదీప్యమానంగా వెలిగిపోతున్న గణనాథుని చూసేందుకు రెండు కళ్ళు సరిపోవడం లేదు.

**యువకుల భక్తికి నిదర్శనం**

కేవలం ఒక మండపంగా కాకుండా, భక్తిని, సంస్కృతిని, హిందూ ధర్మాన్ని చాటేలా ఈ మండపాన్ని తీర్చిదిద్దిన భజరంగ్ దళ్ గణేష్ మండలి యువకులను గ్రామ పెద్దలు, భక్తులు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. మండలంలో వినాయక మండపాలన్నింటిలోకి ఇదే అత్యంత వినూత్నంగా, ఆధ్యాత్మికంగా ఉందని ప్రశంసలు కురుస్తున్నాయి.



## సిఐ శ్రీనివాస్‌కు విలేకరుల సన్మానం



ప్రజాపక్షం / వేలేరు : ధర్మసాగర్ మండలానికి ఇటీవలే నూతనంగా బదిలీపై వచ్చిన సిఐ శ్రీనివాస్ బుధవారం వేలేరు మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్ సందర్శనలో భాగంగా వచ్చిన సిఐని వేలేరు ఎస్ఐ ఎ సురేష్ ఆధ్వర్యంలో వేలేరు మండల విలేకరులు మర్యాదపూర్వకముగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.ఈసంధర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు,విలేకరుల కృషి అత్యంత కీలకమని అన్నారు.సమాజంలో ప్రజలకు భద్రత కల్పించడంతోపాటు,ప్రజాసమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పోలీసులతో పాటు విలేకరుల పాత్ర కూడా ముఖ్యమని పేర్కొన్నారు.అనంతరం విలేకరులు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు పోలీసులు అందించేందకు కృషిచేయాలని విలేకరులు ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఏలూరి కరుణాకర్,జిల్లెల్ల నారాయణ,పెసరు ఆగయ్య, షరీఫ్,మంతపురి శ్రీనివాస్,గొల్లెన శ్రీకాంత్, పాల్గొన్నారు.

## వినాయక విగ్రహ ప్రతిష్టాపనకు ఆన్‌లైన్ తప్పనిసరి

ప్రజాపక్షం/కమలాపూర్: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కమలాపూర్ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో వినాయక విగ్రహాలను ప్రతిష్టించే ప్రతి ఒక్కరు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేయించుకోవాలని కమలాపూర్ ఎస్ఐ దిలీప్ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విగ్రహ ప్రతిష్టాపనతో పాటు ఊరేగింపు నిర్వహించే తేదిని ఆన్‌లైన్ లో నమోదు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా వినాయక నవరాత్రి ఉత్సవాలను జరుపుకునేటప్పుడు ఎలాంటి అవాంఛనీయ సంటఘటనలకు తావు లేకుండా శాంతియుతంగా ఉత్సవాలు జరుపుకోవాలని అన్నారు. ఎలాంటి సమస్యలు వచ్చినా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## క్రీడలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి

ప్రజాపక్షం/హసన్ పర్తి : క్రీడలు విద్యార్థుల్లో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసాన్ని పెంపొందిస్తాయని, జట్టు స్ఫూర్తి, క్రమశిక్షణ,నాయకత్వలక్షణాలను అభివృద్ధి చేయడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని మండల విద్యావనరుల అభివృద్ధి విద్యాశాఖ అధికారి, మండల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అధ్యక్షులు ఏ.శ్రీనివాస్ అన్నారు.బుధవారం హసన్‌పర్తి మండల స్థాయి 70వ ఎస్‌జీఎఫ్ఐ అండర్13, అండర్17 బాలబాలికల క్రీడా పోటీలు స్థానిక జడ్ పిహెచ్ఎస్ బాలుర, బాలికల పాఠశాలల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యా వనరుల విద్యా శాఖ అధికారి ఏ.శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా చురుకుగాపాల్గొనాలనిసూచించారు.అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి చెందిన అనేక మంది క్రీడాకారులు తమ ప్రతిభను చాటుతున్నారని, వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని విజయలక్ష్మి, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయిని సుమాదేవి, మాజీ కార్పొరేటర్ శివకుమార్, దాత రాము, పెగడపల్లి ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఎస్‌జీఎఫ్ఐ జిల్లా బాధ్యులు వాసుదేవరావు, శ్రీధర్, టిజిపేట అధ్యక్షులు పార్థసారథి కార్యదర్శి మల్లారెడ్డి, ఎస్ జిఎఫ్ఐ మండల కార్యదర్శి శారద, పీడీలు బాలమురళీకృష్ణ, నవీన్ కుమార్, శ్రీలత కేజీబీవీ రెసిడెన్షియల్ పాఠశాలల పీడీలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య శాఖ అధికారుల ఆకస్మిక తనిఖీలు

ప్రజాపక్షం/వెంకటాపూర్ : మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సి) స్థానిక వైద్యాధికారి, జిల్లా మాతా సంరక్షణ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ చీర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో పెద్దాపూర్, లక్ష్మీదేవిపేట, జవహర్‌నగర్ ఉప కేంద్రాలను జిల్లా ఎన్‌సీడీ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రంజిత్‌తో కలిసి సందర్శించి పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.పెద్దాపూర్ ఉప కేంద్రాన్ని సందర్శించిన డాక్టర్ చీర్ల శ్రీకాంత్, వివిధ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై అక్కడి ఆరోగ్య కార్యకర్తలను, ఆశా కార్యకర్తలను అడిగి తెలుసుకుంటూ, సంబంధిత రికార్డులు, రిపోర్టులను పరిశీలించారు.అనంతరం పెద్దాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించిన డాక్టర్ చీర్ల శ్రీకాంత్ 9, 10వ తరగతి బాలికలకు హెచ్‌పివి వ్యాక్సిన్ ప్రాముఖ్యత, తీసుకోవాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. బాలికల ఆరోగ్య పరిరక్షణలో హెచ్‌పివివ్యాక్సిన్ ప్రాధాన్యతను వివరించి, దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులకు సరియైన అవగాహన కల్పించవలసిందిగా ఆరోగ్య సిబ్బందికి సూచనలు చేశారు.అనంతరం జిల్లా ఎన్‌సిడిప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రంజిత్ మాట్లాడుతూ అసంక్రమిత వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా 30 సంవత్సరాలు పైబడిన వారందరికీ అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్‌ను పూర్తి చేయాలని ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలను ఆదేశించారు. ప్రతిగ్రామంలో సీజనల్ వ్యాధులు, కీటక జనిత వ్యాధుల నివారణలో భాగంగా వైద్యాధికారులు పలు గృహాలను సందర్శించి నీటి నిల్వ స్థితిగతులు, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. ఆశా కార్యకర్తలు ప్రతిరోజు సర్వే నిర్వహిస్తూ గ్రామంలో కీటక జనిత వ్యాధుల నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.అనంతరం లక్ష్మీదేవిపేట, జవహర్‌నగర్ ఉప కేంద్రాలను సందర్శించిన అధికారులు, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తతో ఉండాలని, అసంక్రమిత వ్యాధుల నిర్మూలన కార్యక్రమంలో 100 శాతం స్క్రీనింగ్‌ను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని, ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ పీహెచ్‌సీ సామాజిక ఆరోగ్య అధికారి మాడిశెట్టి శ్రీనివాస్, పెద్దాపూర్ ఉప కేంద్ర ఆరోగ్య కార్యకర్త నిరోష, పాఠశాల ఉపాధ్యాయులు సంతోష్ రెడ్డి, కవిత, ఆరోగ్య కార్యకర్త వజ్రమ్మ, జవహర్‌నగర్ పల్లెదవ ఖానా వైద్యాధికారి డాక్టర్ సంఘమిత్ర, ఆరోగ్య కార్యకర్త స్వర్ణలత తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్యాటక దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు పోటీలు

### అదనపు కలెక్టర్ విజయలక్ష్మి

ప్రజాపక్షం/భూపాలపల్లి : ఈ నెల 27న నిర్వహించనున్న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచనలతో అదనపు కలెక్టర్ జిల్లా నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. నోడల్ అధికారి ఆధ్వర్యంలో జిల్లా పర్యాటక అధికారి, డిపిఆర్వో, డీఈఓ, ఇంటర్మీడియట్, డిపిఓ, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల అధ్యాపకులు, జిల్లా సైన్స్ అధికారి సభ్యులుగా ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇప్పటికే ఈ నెల 15న మండల స్థాయి పోటీలు నిర్వహించగా, 22న జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. వ్యాసరచన, వక్తృత్వం, నాటిక, చిత్రలేఖనం తదితర అంశాల్లో పోటీలు ఉంటాయని చెప్పారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విజేతలను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసి పంపిస్తామని తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహించే పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని ఆమె కోరారు. కార్యక్రమాలను నోడల్ అధికారి పర్యవేక్షణలో సంబంధిత కమిటీ సభ్యులు సమన్వయంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పర్యాటక అధికారి రఘు, డిపిఆర్వో శ్రీనివాస్, డిఇఒ లలిత, ఇంటర్మీడియట్ అధికారి వెంకన్న, డిపిఓ శ్రీలత, జిల్లా సైన్స్ అధికారి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## 18న విద్యార్థుల మహా ధర్నా

### జిఓ నెంబర్ 97ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి

### మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ



ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకువస్తూ తీసుకువచ్చిన జీవో నెంబర్ 97ని వెంటనే రద్దు చేయాలని ఎస్‌బిటిఇటి ఆధ్వర్యంలోనే పాలిటెక్నిక్ కళాశాలలను యధావిధిగా కొనసాగించాలని ఈనెల 18న హైదరాబాద్ ఇందిరా పార్కులో తెలంగాణ పాలిటెక్నిక్ స్టూడెంట్స్‌జెఎసి ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన పాలిటెక్నిక్ విద్యార్థుల మహా ధర్నాను విజయవంతం చేయవలసిందిగా బుధవారం వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతో కలిసి డిఎస్ఎ, పిడిఎస్‌యూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్ఏ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ మాట్లాడుతూ పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ పరిధిలో నడుస్తున్న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో పాలిటెక్నిక్ విద్యను కలిపినట్లయితే ఆ విద్యార్థులు కేవలం స్కిల్ లేబర్ గా తయారయ్యే అవకాశం ఉందని, ప్రైవేట్ కార్పొరేట్ పెట్టుబడుదారుల కోసం పాలిటెక్నిక్ విద్యను వైఐఎస్యులో కలపడం చాలా సిగ్గుచేటు అని, పాలిటెక్నిక్ విద్యను ఎస్ బిటిఈటి పరిధిలోనే కొనసాగించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ పిడిఎస్‌యూ జిల్లా కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యను స్కిల్ యూనివర్సిటీలో కలపడం వలన భవిష్యత్తులో ఫీజులు భారీగా పెరుగుతాయని, అందువలన పేద మధ్య తరగతి విద్యార్థులు పాలిటెక్నిక్ విద్యకు దూరమయ్యే అవకాశం ఉంది కాబట్టి పాలిటెక్నిక్ విద్యను స్కిల్ యూనివర్సిటీలో కలుపుతూ తీసుకువచ్చిన జీవో నెంబర్ 97 ని వెంటనే రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ పాలిటెక్నిక్ స్టూడెంట్స్ చేసి నాయకులు భాను ప్రకాష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెన్నా సాహిత్య పురస్కారానికి ఎంపికైన బిల్ల మహేందర్

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : ప్రతియేట పెన్నా రచయితల సంఘం, నెల్లూరు అందించే ప్రతిష్ఠాత్మక పెన్నా సాహిత్య పురస్కారం ఈ యేడు ప్రముఖ కవి, ఉపాధ్యాయుడు బిల్ల మహేందర్ రచించిన “నేను మరణిస్తూనే ఉన్నాను” కవితా సంపుటి న్యాయనిర్ణేతలచే ఎంపికైంది. త్వరలో నెల్లూరులో నిర్వహించనున్న పెన్నా రచయితల సంఘం 17వ వార్షికోత్సవ సభలో విజేతకు నగదు బహుమతితో పాటు, పెన్నా సాహిత్య పురస్కారం2026 అందజేయనున్నట్లు పెన్నా రచయితల సంఘం అధ్యక్షుడు అవ్వారు శ్రీధర్ బాబు, కార్యదర్శి గోవిందరాజు సుభద్ర దేవి ఈమేరకు మహేందర్ కు సమాచారం అందించినట్లు పేర్కొన్నారు. 2025లో మహేందర్ వెలువరించిన ఈ కవితా సంపుటి ఇటివలే తెలంగాణ రాష్ట్ర సారస్వత పరిషత్తు ఉత్తమ గ్రంథ పురస్కారం, సహృదయ సాహిత్య పురస్కారం లభించడం విశేషం. ఈ సందర్భంగా పురస్కారం దక్కడం పట్ల ఒరుగల్లు కవులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## ఆసక్తి కలిగిస్తున్న జపాన్ విద్యావిధానం

ప్రజాపక్షం/జఫర్‌గడ్: జపాన్ విద్యావిధానం, ఆరోగ్యకరమైన అలవాట్లు కిండర్ గార్డెన్ విద్యా వ్యవస్థ నుంచి విశ్వవిద్యాలయాల వరకు అమలవుతున్న విద్యాబోధన విధానం ఆసక్తి కలిగించిందని జెడ్పీహెచ్ఎస్ తిడుగు పాఠశాల ఉపాధ్యాయుడు డా. కొండూరూ సుధాకర్ జపాన్‌లో అమలు చేస్తున్న విద్యావిధానంపై అధ్యయనం చేసేందుకు విద్యా నిపుణులతో కూడిన రాష్ట్ర బృందంతో కలిసి ఈయన ఈ నెల 7 నుండి 12 వరకు జపాన్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జపాన్‌లోని ప్రముఖ విద్యాసంస్థలు, పాఠశాలలు విశ్వవిద్యాలయం సాంకేతిక విద్యాసంస్థలలో అమలవుతున్న ఆధునిక బోధనా పద్ధతులను పరిశీలించామన్నారు. అక్కడి బోధన అభ్యసన అంశాలను మన రాష్ట్రంలోను అమలు చేస్తే మరింత విద్యాభివృద్ధికి సాధించవచ్చున్నారు. తమ అధ్యయనంపై ఒక డాక్యుమెంట్ రూపొందించి విద్యాశాఖకు అందజేస్తామన్నారు.

## ఎస్‌సి సెల్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

ప్రజాపక్షం/తరిగొప్పుల: గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు జొన్నగోని నర్సింహులు ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ ఎస్సీ సెల్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా భోగం అనూప్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బావండ్లపెల్లి జనార్ధన్, బండ పరుశరాములు, ప్రధాన కార్యదర్శులుగా మంచినీళ్ల గాలయ్య, పాకనాటి యాదయ్య, కార్యదర్శులుగా చింతల వెంకటస్వామి, తాటి పోషయ్య ఎన్నికయ్యారు. జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బైరి నరేష్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నూతక కమిటీ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి వీరన్న, మాజీ సర్పంచ్ వీరేందర్, నాయకులు అరుణ రమేష్, ఆనందం, హరిప్రసాద్, సురేష్, రమేష్, తదితరులు పాల్గొని నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.

## సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిని కలిసిన 24 వార్డు కౌన్సిలర్ వేముల జ్యోతి శ్రీకాంత్

ప్రజాపక్షం/భూపాలపల్లి : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా భూపాలపల్లికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాస రావు ను భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 24వ వార్డు కౌన్సిలర్ వేముల జ్యోతి శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్, జిల్లా నాయకులు కొరిమి సుగుణ, నాయకులు నేరెళ్ల జోసెఫ్ తాళ్ల పోషణ్ తదితరులు ఉన్నారు.

## ఎలూరి రాంరెడ్డి ఆశయాలను కొనసాగిద్దాం

ప్రజాపక్షం/హుస్నాబాద్ : సిపిఐ పార్టీ సీనియర్ నాయకుడు ఎలూరి రాంరెడ్డి సిపిఐ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని ఆయన ఆశయాలను కొనసాగించాలని సిపిఐ పార్టీ సిద్ధిపేట జిల్లా సహాయకార్యదర్శ గడిపె మల్లేశ్ పిలుపు నిచ్చారు. బుధవారం హుస్నాబాద్ సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ పార్టీ నాయకులతో కలిసి రాంరెడ్డి 8 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పాఠనికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ ఎలూరి రాంరెడ్డి పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడుతూ ప్రతి కార్యకర్తకు ఆందుబాటులో ఉండి వారి సమష్యల కోసం కృషి చేశారని ఆన్నారు. సిపి ఐ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధానికి వ్యతిరేకంగా నిరసన దీక్ష

## పోలీస్‌ల అక్రమ అరెస్టులను ఆపాలి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించడం పాలకుల బాధ్యత అని, ఎన్నికల్లో వారు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరితే, నిరసన వ్యక్తం చేస్తే, అనుమతులు తీసుకొని ధర్నాలు చేస్తే వాటిని ఉక్కుపాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం అణచివేస్తున్నదని, నిరంతరం ప్రజాస్వామ్యం గురించి చెప్పే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు కార్మిక ఉద్యమాలను ఇలా అక్రమ అరెస్టులు, పోలీస్ నిర్బంధం ద్వారా అణచివేస్తున్నారని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ ప్రశ్నించారు.బుధవారం హనుమకొండలోని ఏకశిలా పార్క్ వద్ద ప్రభుత్వ నిర్బంధాన్ని నిరసిస్తూ ఒకరోజు నిరసన నిరసన దీక్ష సిఐటియు వరంగల్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్ అధ్యక్షతన జరిగింది.ఈ దీక్షను ప్రారంభించి రాగుల రమేష్ మాట్లాడుతూ సిఐటియు రాష్ట్ర నాయకులను సైతం తెల్లవారి ఝూము నుండే వేటాడారన్ని, బహుశా రానున్న రోజులకు ఇది సంకేతం కావచ్చని,ఇందిరమ్మ రాజ్యంలో" జరిగేది ఇదేనా అని ఆయన ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. " చంద్రబాబు బాబు" దెబ్బకు ధర్నాలు ఇందిరా పార్కు చేరాయని, క్రమంగా ఇందిరాపార్క్ ధర్నా చౌక్ గా మారిందని, కెసిఆర్ సర్కార్ దాన్ని రద్దు చేసి అభాసుపాలైం దిని,కాని ఇప్పుడు రేవంత్ సర్కార్ ధర్నా చౌక్ లో అప్రకటిత నిషేధం అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ నిర్బంధానికి వ్యతిరేకంగా రాబోవు కాలంలో కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.సిఐటియు హనుమకొండ వరంగల్ జిల్లా అధ్యక్షులు టి ఉప్పలయ్య,ఎండి బషీర్ మాట్లాడుతూ గత కొంతకాలంగా నాయకుల గృహ నిర్బంధాలకే పరిమితమైన నిర్భంధం ఇప్పుడు ప్రశ్నించే, పోరాడే కొన్ని సంఘాలపై వేట సాగుతోందని అన్నారు. ఈ నిరసన దీక్షలో సిఐటియు వరంగల్ హనుమకొండ జిల్లా నాయకులు, బి మహేష్, జే సుధాకర్, ఎన్ రజిత, మంద మల్లేశం,కారు ఉపేందర్, జన్ను ప్రకాష్, ఎండి మహబూబ్ పాషా, జలగం కుమార్, దాసరి నరేష్, మమత, బిక్షపతి, లీల, పుతిలి, అనిల్, రేణుక, లతోపాటు కార్మికులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడుతాయి: ఎంఇఒ



**ప్రజాపక్షం/వేలేరు :** విద్యార్థులలో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని మండలవిద్యాశాఖ అధికారి మొగిలిచెర్ల చంద్రమౌళి అన్నారు.బుధవారం వేలేరు మండలకేంద్రంలోని జడ్పిఉన్నత పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్తయ్య ఆధ్వర్యంలో మండల స్థాయి ఎస్‌జిఎఫ్ఐ అండర్ 14, 17 బాల,బాలికల రెండు రోజుల క్రీడలు ప్రారంభంలో బాగంగా హాజరై మాట్లాడారు.విద్యార్థులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలని సూచించారు.క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, క్రీడా స్ఫూర్తి,నాయకత్వ లక్షణాలు పరస్పర సహకారం పెంపొందడమేకాకుండా క్రీడలకు కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వాలని,క్రీడలలో ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి,ఉపసర్పంచ్ కోడూరి శ్రీకర్,ఎస్ఐ సురేష్,పాఠశాల ఉపాధ్యాయులు,పిఇటిలు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# సిఐని కలిసిన దళిత సంఘాల నాయకులు



**ప్రజాపక్షం/చిట్యాల:** ఇటీవల చిట్యాల సీఐగా బాధ్యతలు స్వీకరించిన వై సతీష్‌ను మండలానికి చెందిన దళిత ప్రజా సంఘాల నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఐను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. సర్కిల్ పరిధిలో ఎస్సి, ఎస్టిలకు సంబంధించిన సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని నాయకులు సీఐని కోరారు. దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎలుకటి రాజయ్య, శాస్త్రాల తిరుపతి, అరకొండ రాజయ్య, రేణుకుంట్ల రాము, బొజ్జపెల్లి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# నల్లా నర్సింహులు నూరవ జయంతి సన్నాహక సమావేశం



**ప్రజాపక్షం/జనగామ :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, తెలంగాణ టైగర్ నల్లా నర్సింహు లు వందవ జయంతిని ఘనంగా నిర్వయించాలని వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు అన్నారు. బుధవారం జనగామలో నల్లా నర్సింహులు వందవ జయ ంతి ఉత్సవాల సన్నాహక సమావేశం నిర్వయించారు. ఈ సందర్భంగా కటకం నర్సింగరావు మాట్లాడుతూ వ చ్చే నెల 2వ తేదీన జయంతి ఉత్సవాలు నిర్వహించాల ని, ఉమ్మడి వరంగల్, ఖమ్మం నుండి భారీగా తరలించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. తెలంగాణ విముక్తి కోసం జీవితాంతం పోరాడిన యోధుడు నల్లా నర్సింహులు అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించారన్నారు. 1945–1951 మధ్య కాలంలో నిజాం ప్రభుత్వ అండతో రజాకార్లు, దేశ్‌ముఖ్‌లు, జమీందార్ల దోపిడి, అణిచివేతకు వ్యతిరేకంగా సాగిన ప్రజా పోరాటంలో నల్లా నరసింహులు అనేక త్యాగాలు చే శారని గుర్తు చేశారు. వచ్చే నెల 2వ తేదీన జరిగే వం దవ జయంతి వేడుకలకు పెద్ద సంఖ్యలతో తరలి రావాలన్నారు. ఈ సన్నాహక సమావేశంలో మాస్ రాష్ట్ర కా ర్యదర్శి గునిగంటి చంద్రశేఖర్ గౌడ్, నల్లా అరుణ, దా సరి జనార్ధన్, బల్ల రవీంద్రనాథ్, దోర్నాల వెంకన్న, కం దుల కృష్ణ, మంతెన వీరనర్సయ్య, వంగ రామస్వామి, మాచర్ల సారయ్య, మధుసూధన్, బా లస్వామి, వంగ రవి, బండారి ఏకనాథం, రఘురామ్ పాల్గొన్నా రు.

# పకడ్బందీగా భూ రీ సర్వే

## అదనపు కలెక్టర్ పి అశోక్ కుమార్



**ప్రజాపక్షం/టేకుమట్ల:** టేకుమట్ల మండలం రామకిష్టాపూర్(వి) గ్రామంలో కొనసాగుతున్న నాన్ కెడస్ట్రల్ భూముల రీ సర్వే ప్రక్రియను రెవెన్యూ అదనపు కలెక్టర్ పి అశోక్ కుమార్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రీసర్వే పనుల పురోగతి, క్షేత్రస్థాయిలో చేపడుతున్న సర్వే విధానం, భూ రికార్డులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వే ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ సర్వే పనులను వేగవంతం చేయాలని సూచించారు. రైతులు, భూయజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సర్వే బృందాలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. రీసర్వే అనంతరం పారదర్శకంగా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్దేశిత పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్ధేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్ధేశం చేశారు. ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కుసుమ కుమార్, తహసీల్దారు స్వరూప రాణి, రెవెన్యూ, సర్వే సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నర్సింహసాగర్ పంచాయతీ సెక్రెటరీ తీరు బాగాలేదు

## బిజెపి నాయకుల ఆగ్రహం



**ప్రజాపక్షం/మంగపేట :** మంగపేట మండలంలోని నర్సింహసాగర్ గ్రామ పంచాయతీ ఇంచార్జ్ సెక్రెటరీ వెంకటరమణ తీరుపై బిజెపి నాయకుల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాగర్ పంచాయతీ సెక్రెటరీ ఇన్ చార్జి తీసుకున్న అప్పటి నుండి వెంకటరమణ బాధ్యత లు చేపట్టి రెండు నెలలు గడుస్తున్నా ఒక్కరోజు కూడా గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను స్వయంగా పరిశీలించలేదని వాపొయ్యారు. అయినప్పటికీ గ్రామంలోని సమస్యలన్నీ పరిష్కరిస్తున్నామని టీవీ ఛానళ్లలో ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని మండి పడ్డారు గ్రామంలోని పలు వీధుల్లో మురుగు కాలువ లు, చెత్తా చెదారం పేరుకుపోయి పారిశుద్ధ్యం అధ్వాన ంగా మారిందని, దోమల నివారణకు బ్లీచింగ్, ఫాగ్గింగ్ వంటి చర్యలు సక్రమంగా చేపట్టడం లేదని ఆరోపిస్తున్నారు. పలు ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే నాథుడు లేరని వాపోతున్నారు. అలాగే పంచాయతీ సిబ్బంది విధులకు సక్రమంగా హాజరవుతున్నారా ప్రజల వద్ద వసూలు చే సిన ఇంటి పన్నుల సొమ్ము పంచాయతీ ఖాతాలో సక్రమంగా జమ అవుతుందా అనే అంశాలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ ఆడిట్ చేపట్టాలని డిమాండ్ చేశారు. తుతూ మాత్రంగా గ్రామ సభలు అధికార పా ర్టీకి వత్తాసలు ప్రతి పక్షాలు పేద ప్రజలు అంటే లెక్కలే దు. గ్రామంలో క్షేత్రస్థాయిలో పనులు చేయకుండా కేవ లం ప్రచారాలకే పరిమితం కావడం మానుకుని వెం టనే గ్రామంలో పర్యటించి సమస్యలను పరిష్కరించాల ని ఉన్నతాధికారులు స్పందించి సాగర్ పంచాయతీ సెక్రటరీ వెంకట రమణ పనితీరుపై ప్రత్యేక తనిఖీ నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని నిర్లక్ష్యం రుజువైతే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బిజెపినాయకులు డిమాండ్ చేశారు. బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బొల్లికొండ సాంబ య్య, మండల నా యకులు ఈర్ల మధుసూదన్, ఎర్రావుల నర్సమ్మ, బిజెపి మండల మీడియా ఇన్‌చార్జి ఎంబటి నవీన్‌పాల్గొన్నా రు.

# రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

## డిసిహెచ్ఎస్ ఎస్. డాక్టర్ వంశీకృష్ణ

**ప్రజాపక్షం/కమలాపూర్:** రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని డిసిహెచ్ఎస్ ఎస్. డాక్టర్ వంశీకృష్ణ పేర్కొన్నారు. కమలాపూర్ కమ్యూనిటి హెల్త్ సెంటర్ ను డిసిహెచ్ఎస్ ఎస్. డాక్టర్ వంశీకృష్ణ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ చందు నాయక్ తో కలిసి ఆసుపత్రిలోని అన్ని విభాగాలతో పాటు ఆపరేషన్ థియేటర్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఇన్‌పేషంట్లను, ఓపి రోగులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు, ఆసుపత్రిలోని సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. తదనంతరం వైద్యులు, నర్సింగ్, పారా మెడికల్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారి సమస్యలను విన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు అందరూ సమిష్టిగా పనిచేయాలని సూచించారు. రోగుల పట్ల క్రమశిక్షణతో, మర్యాదగా వ్యవహరించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని డాక్టర్ వంశీకృష్ణ హెచ్చరించారు. సిబ్బంది పనితీరులో మార్పు రావాలని, క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని స్పష్టం చేస్తూ, మరి కొద్ది రోజుల్లో మరోసారి ఆసుపత్రిని సందర్శిస్తానని, అప్పటికి మెరుగైన సేవలు కనిపించాలని ఆదేశించారు.

# 'అంబేద్కర్ కల్పిత నాయకుడు' పుస్తకంపై అభ్యంతరం

**ప్రజాపక్షం/కాటారం;**డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై కల్పిత నాయకుడు పేరుతో పుస్తకం ప్రచురిస్తున్నట్లు సమమాచారం అందిందని దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మహాముత్తారం అమండల అధ్యక్షుడు రామగిరి రాజు తెలిపారు,అంబేద్కర్ జీవితం ఆలోచనలు,సామాజిక ఉద్యమం,రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పాత్రను వక్రీకరించే విధ ంగా ప్రచారం చేయడాన్ని వ్యతిరేకిస్తామని పేర్కొన్నారు. సంఘం గౌరవ అధ్యక్షుడు లింగమల్ల సడవలి మాట్లాడుతూ చారిత్రక వ్యక్తులపై అభిప్రాయం వ్యక్తం చేసే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని నిరాధార ఆరోపణలు చేసే ప్రచురణలు సామాజిక ఉద్రిక్తలకు దారి తీస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్,అంబేద్కర్ సంఘం సంయుక్త కార్యదర్శి పంగ సురేందర్,రామకృష్ణ,లింగమల్ల శంకర్,వేల్పుల రావన్ పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో నాణ్యమైన ఎరువులు

**ప్రజాపక్షం/గూడూరు;**గూడూరు మండల కేంద్రంలోని నూతనంగా ఏర్పాటు చేసిన వెంకటేశ్వర ఫర్టిలైజర్ షాపును బుధవారం గ్రామపంచాయతీ సర్పంచ్ సునీత కొమ్మాలు నాయక్ ప్రారంభించారు.సందర్భంగా సర్పంచ్ సునీత కొమ్మాలు నాయక్ మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులు వ్యవసాయ ఉత్పత్తుల అందుబాటులో ఉండేలా నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షాపు నిర్వహకులు స్వామినాయక్ నాయకలు ఉప సర్పంచ్ చంటి స్వామి బీరం శ్రీపాల్ రెడ్డి రసూల్ శ్రీనువాస్ చీరబోయిన కుమార్ సునిల్ తదితరులు పాల్గోన్నారు.

# నిత్యావసర ధరలు తగ్గించాలి

**ప్రజాపక్షం/గూడూరు;**నిత్యావసర వస్తువుల ధరలను తక్షణమే తగ్గించి ప్రజలపై భారాన్ని తగ్గించాలని సిపి(ఐ)ఎం గూడూరు కొత్తగూడ గంగారం ఏరియా కమిటి కార్యదర్శి నక్క సైదులు డిమాండ్ చేశారు.బుధవారం గూడూరు మండల కేంద్రంలో అడ్డూరి చారి అధ్యక్షతన జరిగిన ఏరియా కమిటి సమావేశంలో ఆయన మాట్లాడారు ప్రభుత్వాల ఆర్థిక విధానాల కారణంగా ఆహార ధాన్యాలు ఉల్లిపాయల వంట నూనె బియ్యం ఎల్పిజి గ్యాస్ తదితర నిత్యావసర వస్తువులు ధరులు పెరిగి పేద మధ్యతరగతి ప్రజలపై భారంపడుతోందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశలు తగ్గడంతో కూలీలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.తెలిపారు.వర్షాభావ పరిస్థితి కారణంగా పంటలు ఎండిపోతున్నాయని వ్యవసాయ పనిదినాలు తగ్గుతున్నందున గ్రామీణ పేదలకు తక్షణమే ఉపాధి పనులు కల్పించాలని కోరారు.అన్ని మండలాల్లో విబిజి రాంజీ పనులను ప్రారంభంచాలని ప్రజాపంపిణి వ్యవస్థను పటిష్టపిరిచి 14 రకాల నిత్యావసర సరుకులను పేదలకు అందించాలని డిమాండ్ చేశారు.సమావేశంలో ఏరెల్లి మల్లేశం కర్ర శ్రీనువాస్‌రెడ్డి మాజీ సర్పంచ్ జాడి సారయ్య కూరం భాగ్య వీరన్న లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ సాల్మన్ రాజ్ పై మత పెద్దలు కఠిన చర్యలు తీసుకోవాలి

## రూ. కోటి 50 లక్షలు కాజేశారని ఆరోపణ

**ప్రజాపక్షం, కమలాపూర్ :** కమలాపూర్ మండలం ఉప్పల్ సెంటినరీ బాప్టిస్ట్ చర్చి గత 14 సంవత్సరాల చరిత్ర గలది, అలాంటి చర్చి జిల్లాలకే కాక రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిన చర్చిలో పాస్టర్ గా విధులు నిర్వహించిన సింగారపు సాల్మన్ రాజ్ కొంత మంది సంఘ పెద్దలు కలిసి చర్చి డబ్బులు సుమారు రూ. కోటి 50 లక్షలు కాజేశారని చర్చి ప్రధాన సలహాదారులు పుల్ల నతానియల్, సహాయ అధ్యక్షులు మారపల్లి రవి, కార్యదర్శి పుల్ల శ్యాంసుందర్ రాజు, సహాయ కార్యదర్శి మారేపల్లి ప్రభాకర్, కోశాధికారి ఎల్తూరి ప్రసాద్, కార్యవర్గ సభ్యులు పుల్ల రమేష్, నదునూరి ప్రసాద్, ఓనెపాక సందీప్, మారపల్లి సుధీర్, యూత్ డైరెక్టర్ జీవన్ సంఘ పాస్టర్ ఏలియా పుల్ల రత్నాకర్, పుల్ల విజయ్ చందర్ తెలిపారు. కమలాపూర్ బస్టాండ్ వద్ద వారు విలేకరులతో మాట్లాడుతూ... గత 14 సంవత్సరాల నుంచి ఒకే కుటుంబంగా ఉంటూ ఒకే చర్చిలో గత కమిటి అధ్యక్షులు పుల్ల సంజీవ రావు, కార్యదర్శి



పుల్ల ఎడ్వర్డ్, కోశాధికారి పుల్ల హేమంత్ కుమార్, హెల్తూరి రమేష్, పాస్టర్ సాల్మన్ రాజ్ ఏకతాటిగా చర్చిని కొనసాగించారని, ఈ క్రమంలోనే చర్చికి సంబంధించిన డబ్బులను కొత్త కమిటికి ఎలాంటి ఆధారాలు చూపించకుండా రికార్డులు మాయం చేశారని వారు ఆరోపించారు. హన్మకొండ జిల్లాలోని పాస్టర్ పెద్దలతో మాట్లాడినప్పటికి ఉప్పల్ గ్రామం నుంచి పాస్టర్ తన రూమ్ ఖాళీ చేసి నూతన కమిటికి అప్పగించాలని తెలిపినప్పటికి అట్టి పాస్టర్ ప్రవర్తనలో మార్పు రాలేదన్నారు. అంతేకాకుండా వారు గత సంఘ సభ్యులతో కలిసి ఒకటిగా ఉన్న చర్చిని చీల్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఒకే కుటుంబంగా ఉన్న చర్చి సభ్యులను విడదీసి కలహాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా తన బిసిసి సర్టిఫికేట్ ను ఎస్‌సి గా మార్చుకోని ప్రభుత్వం నుంచి వచ్చే దళిత బంధు స్కీమును సద్వినియోగం చేసుకోని ఆ తర్వాత మళ్ళీ బిసిసి సర్టిఫికేట్ ను పొందడం ఒక పాస్టర్ గా బాధ్యతారహితంగా వ్యవహరించాడని అన్నారు. లావాదేవీల విషయంలో అనేక అవకతవకలు చేశారని అన్నారు. అంతేకాకుండా సెప్టెంబర్ 23, 24, 25 తేదిలలో దేవుడు వస్తున్నాడని తప్పుడు బోధ చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేశాడని, అలాంటి వ్యక్తి చెప్పిన మాటలతో దేవుడు వచ్చాడా అని, ప్రజలు హేళన చేసే పరిస్థితి నెలకొందని అన్నారు. ఇప్పటికైనా పాస్టర్ చర్చికి సంబంధించిన రూమ్ ఖాళీ చేసి అప్పగించాలని, అట్టి డబ్బులను సంఘానికి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కుల పెద్దలను కోరుతున్నామని తెలిపారు.

## రైతుల సమస్యలపై పోరాటం చేయాలి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** తక్కువ వర్షపాతం కారణంగా రైతులు తక్కువ విస్తీర్ణంలోనే పంటలు సాగు చేస్తున్నారని బచ్చన్నపేట మాజీ మండల యూత్ అధ్యక్షుడు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి అన్నారు. రైతులకు సాగునీరు, నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం వెంటనే రైతుల సమస్యలపై దృష్టి సారించి చెరువులను నింపడంతో పాటు నాణ్యమైన విద్యుత్, సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం రాజకీయాలకు అతీతంగా మండలంలోని రైతులంతా ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

## అమరుల త్యాగాలు భావితరాలకు చాటాలి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** తెలంగాణ విమోచనోద్యమ చరిత్రలో బైరాన్‌పల్లి అమరుల త్యాగాలు చిరస్మరణీయమని సామాజిక కార్యకర్త ఇంజ మనోహర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకు శ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు సాగించిన పోరాట చరిత్రను బావితరాలకు అందించాల్సి న బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. బైరాన్‌ప ల్లి అమరుల త్యాగాలను స్మరించుకుంటూ సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినం గా ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని మనోహర్ డిమాండ్ చేశారు.

## మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల కేంద్రంలో ప్రతి వారం జరిగే సంతలో అమ్మకం, కొనుగోలు దారుల, ప్రజల సౌకర్యార్థం స్వచ్ఛభారత్ పథకంలో భాగంగా రూ.3లక్షలతో మంజూరైన మరుగుదొడ్లు నిర్మాణానికి పాలకుర్తి ఉప సర్పంచ్ గాదెపాక కిరణ్ బుధవారం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతివారం సంతకు వచ్చే ప్రతి ఒక్కరు మరుగుదొడ్లను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితి కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు నరేష్, హనుమంతరావు, దస్తగిరి, సుధాకర్, శ్రీనివాసరావు, సునీల్, సోమన్న, నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ హయాంలోనే గిరిజనులకు న్యాయం

**ప్రజాపక్షం/తొర్రూరు :** కేసీఆర్ హయాంలోనే గిరిజనులకు న్యాయం జరిగిందని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ధరావత్ జైసింగ్ నాయక్, మాలోతు కాలు నాయక్‌లు అన్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఎస్సీ సెల్ మండల ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు జైసింగ్‌నాయక్, కాలునాయక్‌లు మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో గిరిపుత్రుల జీవితాల్లో వెలుగులు నిండాయని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం తండాలు, గూడాలను గ్రామ పంచాయతీలుగా మార్చడంతో గిరిజన ప్రాంతాలకు ప్రత్యేక పరిపాలన గుర్తింపు వచ్చిందన్నారు. కేసీఆర్ హయాంలో హక్కులు, ఆత్మగౌరవం, భూమి, రిజర్వేషన్లు, విద్య, ఉపాధి, స్వయం పాలనతో గిరిజనుల జీవితాల్లో కొత్త వెలుగులు నిండితే నేడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో గిరిజన సంక్షేమం నిర్వీర్యమవుతుందన్నారు. గిరిజనుల హక్కులు, సంక్షేమం, అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. మేడారం జాతర, సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి, నాగోబా




జాతర, కొమురంభీం జయంతి, గాంధరి మైసమ్మ తదితర గిరిజన పండుగలకు అధికారిక గుర్తింపు, మద్దతు కల్పించిందన్నారు. గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపిన అభివృద్ధి ప్రధాత కేసీఆర్ అని తండాలు, గూడాల్లోని ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ ధరావత్ పద్మ కిషన్ నాయక్, మాజీ కౌన్సిలర్ గుగులోతు శంకర్, నాయకులు జాటోతు స్వామినాయక్, జాటోతు టీకునాయక్, జాటోతు రమేశ్, హపావత్ సురేశ్, సోమ్లానాయక్, గుగులోతు రమేశ్, బానోతు రాజ్‌కుమార్, భూక్య బాసు, గుగులోతు బిచ్చు, జాటోతు కిషన్, మాలోతు హుస్సేన్, నవీన్, అనిల్, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## పోరాట చరిత్రను వక్రీకరించే కుట్రలు అడ్డుకోవాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** తెలంగాణ సాయుధ పోరాట యోధులను అవమానపరిచే మతోన్మాధ వక్రీకరణ శక్తుల కుట్రలను తిప్పికొట్టాలని సీపీఎం జిల్లా కమిటి సభ్యుడు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల బహరింగ సభ కరపత్రాన్ని సీపీఎం ఆద్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల ఆశయాలను కొనసాగించాలని, కష్టజీవుల రాజ్యమే ఎర్రజెండా రాజ్యమని, సీపీఎం పోరాటంలో ప్రజలు ఐక్యంగా ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ నెల 17న జిల్లా కేంద్రంలో జరిగే భారీ బహిరంగ సభకు సిపిఎం కేంద్ర కమిటి సభ్యుడు తమ్మినేని వీరభద్రం హాజరవుతున్నట్లు తెలిపారు. కావున సీపీఎం శ్రేణులు, కూలీలు, రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటి సభ్యులు సోమసత్యం, నాగయ్య, మదార్, ఇంద్రారెడ్డి, నరేష్, బాబు, రాజు, పద్మ, యాకలక్ష్మి , మైసమ్మ, సోమలక్ష్మి , పాల్గొన్నారు.

## వృద్ధ మహిళ హత్య కేసులో భార్యాభర్తల అరెస్ట్

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** కడవెండి గ్రామంలో వృద్ధ మహిళ అనుమానాస్పద మృతి కేసులో బార్యభర్తలను పోలీసులు అరెస్టు చేశారు. కుటుంబ కలహాల నేపథ్యంలో సెప్టెంబర్ 8వ రాత్రి మృతురాలు ఉపేంద్రపై ఆమె కుమారుడు పెందోట వెంకటేశ్వర్లు, భార్య వనిత దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం ఆమె మృతిచెందినట్లు పేర్కొన్నారు. మృతదేహంపై గాయాల గుర్తులు కనిపించడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇవ్వగా పోస్టుమార్టం కోసం తరలించారు. ఘటనపై సమాచారం అందుకున్న సర్పంచ్ బషిపాక రాములు నిందితులను పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి అప్పగించారు. పాలకుర్తి సీఐ నిందితులను అరెస్టు చేసి జనగామ కోర్టులో రిమాండ్‌కు తరలించారు. కేసు దర్యాప్తు కొనసాగుతుంది. డీసీపీ రాజమహేంద్ర నాయక్ పోలీసులను అభినందించారు.

## నల్ల నర్సింహులు శత జయంతి వేడుకలు విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** నల్ల నర్సింహులు శత జయంతి వేడుకలను గ్రామగ్రామాన వైభవంగా నిర్వహించాలని మన ఆలోచన మన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కడకం నర్సింహులు పిలుపునిచ్చారు. బుధవారం జనగామలోని శ్రీభక్త మార్కండేయ ఫంక్షన్ హాల్‌లో ఉమ్మడి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అక్టోబర్ 2న జనగామలో జరిగే జయంతి వేడుకలకు బీసీ వర్గాలన్నీ ఐక్యంగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. నల్ల నర్సింహులు విగ్రహాలను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బాల రాజు, నాయకులు అరుణ, నరసింహులు, జనార్ధన్, కృష్ణమూర్తి, శ్రీనివాస్, కృష్ణ, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ల దరఖాస్తు గడువు 30 వరకు పొడగింపు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** బీసీలకు మహిళలకు స్వయం ఉపాధి కల్పించి ఆర్థికంగా స్వావలంబన సాధించే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇంటింటికి కుట్టు మిషన్ పథకం దరఖాస్తు గడువును ఈ నెల 30 వరకు పొడించినట్లు బచ్చన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మమ్మద్ మసూద్ తెలిపారు. మండలంలోని అర్హులైన బీసీ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అవసరమైన ధృవీకరణ పత్రాలతో గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. గ్రామాలలో అర్హులకు పథకంపై అవగాహన కల్పించాలని కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు.

## టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/పాలకుర్తి:** టిపిసిసి అధ్యక్షునిగా మహేష్ కుమార్ గౌడ్ రెండేళ్ల పదవి కాలాన్ని పూర్తి చేస్తున్న సందర్భంగా బుధవారం హైధరాబాద్‌లోని ఆయన నివాసంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని‌రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సిరెడ్డిలు మర్యాదపూర్వకంగా పుష్పగుచ్చం అందజేశారు. ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత పటిష్టంగా ముందుకు సాగుతోందని, కార్యకర్తలలో కొత్త ఉత్సాహం నింపుతూ పార్టీని గ్రామస్థాయి వరకు బలోపేతం చేసే దిశగా అనేక కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారని వారు కొనియాడారు.

## ఎల్‌ఓసి అందజేత

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జనగామ మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కొన్నె మహేందర్ రెడ్డి, తండ్రి శ్రీనివాస్ రెడ్డి బ్రెయిన్ స్ట్రోక్‌తో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ స్పందించి రూ.2.5లక్షల సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌వోసీని మంజూరు చేయించారు. బుధవారం ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించి మంజూరు పత్రాన్ని అందజేశారు. ఎల్‌వోసీని మంజూరుకు సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## వైపర్ ఫార్మసీ కళాశాలలో ఘనంగా వినాయక నిమజ్జనం

**ప్రజాపక్షం/నర్సాపూర్ :** నర్సాపూర్, విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (వైపర్) ఫార్మసీ కళాశాలలో వినాయక చవితి వేడుకలు అంబరాన్ని అంటాయి. బుధవారం మూడు రోజుల పాటు పూజలందుకున్న గణనాథుడి నిమజ్జన కార్యక్రమాన్ని విద్యార్థుల ఆటపాటల నడుమ ఘనంగా నిర్వహించారు.అనంతరం నిర్వహించిన లడ్డూ వేలం పాటలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు రూ.20,500లకు ఒక లడ్డూ ను, నాలుగవ సంవత్సరం విద్యార్థి కార్తీక్ రూ.18,000లకు మ రో లడ్డూను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల హెచ్‌ఓడీలు డా॥ రాజేంద్రప్రసాద్, కె.వనిత, అధ్యాపకులు సూర్యం, సాయి కృప రాజ్, కల్చరల్ ఇంచార్జ్ రమ్య, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనగాం మధ్య కల్వర్టును వెంటనే నిర్మాణం చేపట్టాలి

**ప్రజాపక్షం/హుస్నాబాద్ :** 16 . గత రెండు రోజుల క్రితం కురిసిన వర్షాలకు తోటపెల్లి జనగాం మధ్యగల తాత్కాలిక కల్వర్టును కోట్టుకు పోవడంతో బాట సారులు, వ్యవసాయ కూలీలు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పూర్తి స్థాయిలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని బిఆర్ ఎస్ పార్టీ ఆధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ మండల తోటపెల్లి జనగాం, గాంధీనగర్ బ్రిడ్జిలు గత 60 ఏళ్ల క్రితం నిర్మాణం చేపట్టి నప్పటికిని నేడు ఆవి కూలిపోయే పరిస్థితి ఏర్పాడిదని ఆవి ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితి ఉన్నందున ప్రణనష్టం జరగక ముందే ప్రభుత్వం నూతన బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యకక్రమంలో నాయకులుబానోతు సంతోష్‌నాయక్, మాటూరి రాజశేఖర్‌లు పాల్గోన్నారు.

## కూల్చి వేతలు లేకుండానే బైపాస్ రోడ్డు



**ప్రజాపక్షం / సంగారెడ్డి :** సంగారెడ్డి పట్టణంలో బైపాస్ రోడ్డు అభివృద్ధి పై టీపీసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి మంగళవారం సాయంత్రం అదికారులతో కలసి పర్యటించారు. బసవేశ్వర విగ్రహం నుంచి ఎల్ఐసి కార్యాలయం వరకు హెచ్ఎండిఏ మున్సిపల్ అధికారులు కాంగ్రెస్ నాయకులతో కలిసి కాలి నడకను రోడ్డును పరిశీలించారు. రహదారి విస్తీర్ణాన్ని అధికారులతో కొలిపించి అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ బైపాస్ రోడ్డు అభివృద్ధికి రూ. 16 కోట్ల నిధులు మంజూరు చేయించాలని తెలిపారు.

**అభివృద్ధిని అడ్డుకున్నది ఎవరు?**

80 అడుగుల రోడ్డు సుమారు 180 భవనాలను కూల్చాలి వస్తుందని వారకి కోట్ల రూపాలయాల నష్టపరిహారం చెల్లించడం సాధ్యమా. అని ప్రశ్నించారు. కూల్చివేతలు లేకుండా 50 అడుగుల రోడ్డును అభివృద్ధి చేయవచ్చన్నారు.

## అంగన్వాడీ చిన్నారులకు అండగా అందెలక్ష్మి



**ప్రజాపక్షం/-చేర్యాల:** చిన్నారులకు బాల్యంలో ఆరోగ్యవంతమైన జీవితంకు, అన్ని రకాలైనా వసతుల కల్పన అవసరమని, ఆకునూర్ గ్రామంలోని రెండవ వార్డు పరిధిలోని రెండు అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి వార్డు సభ్యురాలు అందె లక్ష్మి మానవతా దృపదంతో రెండు కేంద్రాలకు రెండు ఫ్యాన్‌లను బుధవారం అందించారు.

## గణేష్ నిమజ్జనంలో అపశృతి

**ప్రజాపక్షం / సంగారెడ్డి :** గణేష్ నిమజ్జనంలో అపశృతి చోటుచేసుకుంది .ఈ సంఘటనలో గణేష్ నిమజ్జనంతో ఆరుగురివిద్యార్థులు మృతి చెందారు. పటాన్‌చెరు మండలం పెద్దకంజర్ల గ్రామములో బుధవారం జరిగిన సంఘటనలో గణేష్ నిమజ్జనం కార్యక్రమంలో ఆరుగురువిద్యార్థులు మృతి చెందారు. వీరంతా శిరీష్ చారిటెబుల్ ట్రస్టుకు చెందిన విద్యార్థులు నిమజ్జనం చేస్తుండగా ఆరు మంది విద్యార్థులు మృతి చెందారు. వీరు నర్సింలు, ఉదయ్ కుమారు, సిద్దార్థ, శ్యామ్ కిరణ్, గా గుర్తించారు.

## హరీష్‌రావు వినాయక నిమజ్జనానికి ఆహ్వానం



**ప్రజాపక్షం/ పటాన్‌చెరు:** పోచారం మహేందర లక్జూరియా కమ్యూనిటీ సభ్యులు గడీల శ్రీకాంత్‌గౌడ్‌తో కలిసి పటాన్‌చెరు మండల బీఆర్ఎస్ ఇంచార్జీని కలిసారు. పోచారం (ముత్తంగిడివిజన్) పటాన్‌చెరు మండల బీఆర్ఎస్ ఇంచార్జీ మాజీ జడ్పిటీసీ గడీల శ్రీకాంత్‌గౌడ్ కార్యనిర్వహణలో పోచారం గ్రామంలోని మహేదర లక్జూరియా కమ్యూనిటీ సభ్యులు మాజీ మంత్రి సిద్దిపేట శాసన సభ్యులు హరీష్‌రావు, నిమజ్జన కార్యక్రమానికి ఆహ్వానించారు. కమ్యూనిటీ ప్రతినిధులైన శ్రవణ్, సుదాకర్‌రెడ్డి , మధురెడ్డి, పల్లోప్, శ్రీనివాస్, సందీప్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని కమ్యూనిటీ నేతలు తెలిపారు.

## పార్ట్ టైమ్ టీచర్ల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

### - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**ప్రజాపక్షం /సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లాపరిధిలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాలు ,కళాశాలల్లో 202627 విద్యా సంవత్సరానికి తాత్కాలిక ప్రాతిపదకన పార్ట్ టైమ్ టీచర్లను నియమించేందుకు అర్హత ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 18 వ తేది సాయంత్రం 4.00 గంటలలోగా చిట్కుల్ లోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో సమర్పించాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 19 వతేది ఉదయం 10.00 గంటలకు తమ విద్యార్హతలకు సంబందించిన ఓరిజినల్ సర్టిఫికెట్లు రెండు పాస్‌పోర్ట్ సైజ్ తాజా ఫోటోలతో చిట్కుల్‌లోన సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించే డెమో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని తెలిపారు. ఇప్పటికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అసవరం లేదని స్పష్టం చేశారు. కొత్తగా దరఖాస్తు చేసుకునే అర్హత ఆసక్తి కలిగిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు కోసం జిల్లా సమన్వయ అధికారి టీజిఎస్‌డబ్ల్యు ఆర్‌ఈఐఎస్ చిట్కుల్ ను 9704550253 ,9640382248 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

## మాజీ సిఎం కెసిఆర్ భూములపై నిస్పక్షపాతంగా విచారణ జరుపాలి

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** మాజీ సిఎం కెసిఆర్ భూములపై విచారణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆదేశించడం హర్షించదగ్గదని.. కెసిఆర్ వందల ఎకరాల భూములపై అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరపాలి అని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ పూజల హరి కృష్ణ , పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ గారు అన్నారు. సిద్దిపేట లో సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గం ఇన్‌చార్జ్ పూజల హరికృష్ణ , పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ 22ఎ పై బిఆరెస్ నాయకులు అబద్ధం మాటలు మాట్లాడుతూ ప్రభుత్వంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిపై తప్పుడు ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు అని అన్నారు. 22ఎ మీద బిఆరెస్ నాయకులు చేస్తున్న అబద్దం మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దు అని అన్నారు. దళితులకు 3 ఎకరాలు ఇస్తాం అని చెప్పి కెసిఆర్ మోసం చేశారు అని 10 సంవత్సరాలలో దళితులకు 3 ఇకారాలు కాదుకదా 1 ఎకరం ఇవ్వలేదు అని 10 సంవత్సరాలలో కెసిఆర్ కు అంత భూమి ఎక్కడిది అని అన్నారు. అన్ని వందల ఎకరాలు కెసిఆర్ ఎం వ్యాపారం చేసి కొన్నారో దమ్ముంటే ప్రజలకు వివరించాలి అని అన్నారు.

## హక్కులు, చట్టాలపై అవగాహన కల్గి ఉండాలి...



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** పౌరులందరూ తమ హక్కులు,బాధ్యతలు, చట్టపరమైన ఆంశాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె సౌజన్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ,సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలోని రైతు వేదికలో బుధవారం "చట్టాలపై అవగాహన కార్యక్రమం" నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె. సౌజన్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు వారి హక్కులు, బాధ్యతలు మరియు చట్టపరమైన అంశాలపై అవగాహన కల్పించారు. రైతులకు సంబంధించిన వివిధ చట్టాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, న్యాయ పరిరక్షణ గురించి వివరించారు. న్యాయ పరిష్కారం మరియు ఉచిత న్యాయ సహాయం గురించి ప్రజలకు తెలియజేశారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను న్యాయసేవాధికార సంస్థ దృష్టికి తీసుకువచ్చి చట్టపరమైన సహాయం పొందాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది.

## వీర తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే




**ప్రజాపక్షం /సంగారెడ్డి :** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకరి నుండి విముక్తి కొరకు కుల ,మతాలతీతంగా భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జరిగిన వీరోచిత వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని ఈ పోరాటాన్ని హిందూ ,ముస్లీం ల పోరాటంగా నే ముస్లిం కు వ్యతిరేకంగా హిందువులు చేసిన పోరాటంగా బిజేపి వర్ణిస్తూ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.ఏ రహమాన్ డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 11 నుండి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలలో భాగంగా స్థానిక సంగారెడ్డిలోని నారాయణ రెడ్డి కాలనీ మార్క్స్ నగర్‌లో ర్యాలీ నిర్వహించి పార్టీ జెండాను అవిష్కరించడం జరిగింది. అనంతరం సిపిఐ జిల్లా సహాయక కార్యదర్శి ఎం.ఏ రెహమాన్ మాట్లాడుతూ రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లా రెడ్డి మాక్‌దూమ్ మోహియుద్దీన్, చాకలి ఐలమ్మ, నాయకత్వంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిందని వారి స్పూర్తి తో సమస్యల పై పోరాటాలను ఉదృతం చేస్తాం అన్ని తెలిపారు. ఆసలు ఈ పోరాటానికిఇ బిజేపి ఆర్ఎస్ఎస్, వారికి ఏమి సంబందం లేదని ఉంటే బిజేపి ఆర్ఎస్ ఎస్ వాళ్ళు ఒక్కరైనా ఈ పోరాటంలో చనిపోతే వారి పూరు చెప్పి దమ్ము, బిజేపి ఆర్ ఎస్ ఎస్ నేతలకు ఉందా అని సవాలు విసిరారు.

## కన్యా కుమారి నుంచి కశ్మీర్ పాదయాత్ర దేశ ఐక్యతకు సంకేతం



**ప్రజాపక్షం /పటాన్‌చెరు :** రాహుల్ గాంధీ ప్రదాని చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ నేత నీలం మధుముదిరాజ్ కన్యకుమారి నుంచి కాశ్మీర్‌కు పాదయత్ర దేశ ఐక్యతకి సంకేతం రాష్ట్రీయ యాత్రకు మద్దతు తెలిపారు. పటాన్‌చెరులో ఘనస్వాగతం పలికారు. 1,500 కీ.మీ పైగా పాదయాత్ర పూర్తి చేసిన కాటూరి వెంకటేశ్వర్లు ప్రత్యేక గౌరంం పొందారు. పాదయాత్రలో ప్రజా సమస్యలపై అవగాహన పెంపుపై కేంద్రీకరణ యువతకు ఉపాది రైతలుకు భరోసా మహిళలకు సమాన అవకాశాలు, పేదలకు సామాజిక భద్రత ముత్తంగిలో నాయకుల ర్యాలీ కాటూరికి శాలువాతో సత్కారం ,ముత్తంగి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల ప్రతి కార్యకర్త రాహుల్ ను ప్రదానిని చేయడానికి కృషి చేయాలన్నారు. నీలం మధు ముదిరాజ్ ఎండనక వర్షంనక ఎదుర్కొని కొనసాగుతున్న వెయిర్ పయనం ప్రజల ఆకాంక్షలు ,సమస్యలు తెలుసుకునే లక్ష్యంతో వేల కిలోమీటర్లు నడిచిన శ్రామిక శక్తి కి విశేష ప్రశంస కార్యక్రమంలో స్థానిక నాయకుల ప్రజలు హజరైయారు. ఐఎన్‌టీయుసి కాలకుల ఔత్సాహిక నాయకులు మాజీ సర్పంచులు నుంచి పెద్ద నేతల వరకు సభ్యత్వ ఔత్సాహం రాష్ట్రీయ ఐక్యత సామాజిక న్యాయం నమ్మిలిత అభివృద్ధి కోసం పాదయాత్ర అందోళన రోహిణి కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపారు.

## ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం




**ప్రజాపక్షం /పటాన్‌చెరు :** బుదవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో అమీన్పూర్ పటాన్చెరు బల్దియా డిప్యూటీ కమీషనర్లు మున్సిపల్ చైర్మన్లు విద్యుత్ నీటిపారుదల ,టౌన్ ప్లానింగ్ క్యూర్ ఆర్బన్ రీజియన్ పాఠశాలల శాఖల అధికారులతో వివిధ అంశాలపై ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యతు తరాలకు నాణ్యమైన కార్పోరేట్ విద్యను అందించాలన్న లక్ష్యంతో అమీన్పూర్ పటాన్‌చెరు సర్కిళ్ల పరిదిలోన 345 కోట్ల రూపాయలతో క్యూర్ అర్బన్ రీజియన్ పాఠశాలలు నిర్మిస్తున్నామని తెలిపారు. ఇప్పటికి కిష్టారెడ్డిపేట, అమీన్పూర్ తెల్లాపూర్, పరిధిలో నిర్మాణ పనులు ప్రారంభించనట్లు తెలిపారు. ప్రాథమిక విద్య నుండి ఇంటర్మీడియట్ వరకు తరగతులు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

## ఈ నెల 30లోపు పంట నమోదు తప్పనిసరి



**ప్రజాపక్షం/కొండపాక :** కొండపాక మండలంలోని రైతులు తమ పొలాల్లో సాగు చేస్తున్న పంటల వివరాలను ఈ నెల 30వ తేదీలోపు ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి శివరామ కృష్ణ సూచించారు. ఇందుకోసం ఆయా గ్రామాల్లో పంట నమోదు చేస్తున్న సర్వేయర్లను రైతులు సంప్రదించాలని తెలిపారు. రైతులు సర్వేయర్‌ను తమ పంట పొలం వద్దకు తీసుకెళ్లి, సాగు చేస్తున్న పంట వివరాలను స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. సర్వేయర్ పంట వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారని తెలిపారు. పంట వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు కాకపోతే, రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసే అవకాశం ఉండదని అధికారులు తెలిపారు.

## మనోహరాబాద్ ఎంపీడీవోగా ప్రీతి రెడ్డి బాధ్యతల స్వీకరణ



**ప్రజాపక్షం/మనోహరా-బాద్ :** మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా (ఎంపీడీవో) ప్రీతి రెడ్డి బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు.ఇటీవల ఎంపీడీవోగా ప్రీతి రెడ్డి నియమితులైనప్పటికీ, కొంతకాలం సెలవులో ఉన్నారు. దీంతో ఇంచార్జి ఎంపీడీవోగా కృష్ణమూర్తి విధులు నిర్వహించారు. తాజాగా ప్రీతి రెడ్డి విధులకు హాజరై కృష్ణమూర్తి నుంచి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రైతు బాగుంటేనే దేశం బాగు




**ప్రజాపక్షం /కొండా-పూర్ :** భగవాన్ బలరామ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో రైతు దినోత్సవాన్ని బుధవారం జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అద్యక్షుడు పి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారిణి మౌనిక రెడ్డి, గణపతి షుగర్ యాజమాన్య ప్రతినిధులు, కృష్ణమోహన్, సరసయ్య, అసిస్టెంట్ కమీషనర్ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు. అతిథులుగా తెలంగాణ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పూర్వాధ్యక్షుడు అంజిరెడ్డి రాష్ట్ర కోశాధికారి లింగన్న మాణిక్‌రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కృష్ణారెడ్డి , హాజరయ్యారు. జిల్లాలోని సుమారు 10 మండలాల నుంచి 200 మంది రైతులు, పాల్గొన్నారు. రైతు దినోత్సవం సందర్భంగా అభ్యుదయ ఆదర్శ రైతులను ఘనంగా సన్మానించారు. రాష్ట్ర కోశాధికారి లింగన్న మాణిక్ రెడ్డి మాట్లాడుతూ బలరామ, జయంతిని ప్రతి గ్రామంలో జెండా ఆవిష్కరణతోనిర్వహించి రైతు దినోత్సవం జరపాలని సూచించారు.

## పోషకాహారంపై అవగాహన



**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండల కేంధ్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం పోషణమాసం కార్యక్రమాన్ని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ వెంకటలక్ష్మి తో పాటు సర్పంచ్‌లు హాజరై పోషకాహార స్టాల్‌ను సందర్శించి పరిశీలించారు. ప్రకృతిలో సహజంగా లభించే తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పధార్థాలను ప్రతిరోజు తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు.

## రుతుక్రమ పరిశుభ్రత పోషకారంపై అవగాహన

**ప్రజాపక్షం /చౌటకూర్ :** బేటి బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా మహిళా ,శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాదికారత కేంద్రం ఆద్వర్యంలో పుల్కల్ కేజీబీవీ విద్యార్థినులకు రుతుక్రమ పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత ,పోషకాహారం , ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా విద్యార్థినులకు శానిటరీ ప్యాడ్ల సరైనా వినియోగం భద్రపరిచే విదానం ,వినియోగం అనంతరం పరిశుభ్రంగా పారవేసే విదానంపై అవగాహన కల్పిస్తూ 3000 శానిటరీ ప్యాడ్లను ,శానిటరీ ప్యాడ్ బ్యాంకు ద్వారా పంఫిణి చేశారు. అలాగే బాలికల ప్రాముఖ్యతను తెలియజేస్తూ మొక్కలు నాటించారు.


## రేగోడ్‌లో ఘనంగా వినాయక చవితి



**ప్రజాపక్షం/ రేగోడ్ః** మండల కేంద్రంలోని ఆయా గ్రామాల్లో హిందూ సాంప్రదాయ భాగంగా వైభవంగా వినాయక చవితి నిర్వహించారు మండపాల వద్ద విద్యుత్ దీపా కాంతులు ఏర్పాటు చేసి పిల్లలు పెద్దలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. భజన నిర్వహించారు నోబెల్ యూత్ ఆధ్వర్యంలో గత 16 సంవత్సరాలుగా మట్టి వినాయకుడు ఏర్పాటు చేశారు బసవేశ్వర మండపాలు మండపం వద్ద అతి భారీ వినాయకుడు 13 ఫీట్లు తో ఘనంగా నిర్వహించారు.

## వృద్ధి వినాయకుడు ఘనంగా పూజలు

**ప్రజాపక్షం రేగోడ్ః** మెదక్ జిల్లా రేగోడ్ మండల కేంద్రంలోని వెలసిన ఆరు అడుగుల ఏకశిల్ విగ్రహం భక్తుల విశ్వాసాని చూరగొంటోంది ప్రతి సంవత్సరం కొంత ఎత్తు పెరుగుతుందని నమ్మకం ఉండడంతో ఈ ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు విగ్రహానికి వృద్ధ వినాయక కూడా కొలువుతున్నారు 16వ శతాబ్దం కాలంలో విగ్రహం చెప్పినట్లుగా శిలపర శిల్ప రాయి పై ఉన్న భాషా ద్వారా బోధనతో ప్రతిరోజు విగ్రహానికి పూజలు నిర్వహించి దర్శనం చేసుకుంటున్నారు.



## తాహసీల్దార్ కార్యాలయం ముందు లబ్ధిదారుల ధర్నా



**ప్రజాపక్షం/రేగోడుః** మెదక్ జిల్లా రేగోడ్ ఇండ్ల పట్టాలు ఇచ్చారు పొజిషన్ చూపించాలంటూ మర్పల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులు తాసిల్దార్ కార్యాలయం ముందు బుధవారం ధర్నా చేశారు. గత ప్రభుత్వం 2023లో రేగోడు మండలం మర్పల్లి గ్రామానికి చెందిన దాదాపు 200 మందికి 151 సర్వే నెంబర్ లో ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఎన్నికల కోడ్ రావడంతో లబ్ధిదారులకు ఇండ్ల పొజిషన్ చూపించలేదు అప్పటి నుంచి పట్టాలు పొందిన లబ్ధిదారులు పొజిషన్ చూపించాలంటూ పలుమార్లు రెవెన్యూ అధికారులకు మొరపెట్టుకున్నారు. ఇండ్ల పట్టాలు ఇచ్చిన సీలింగ్ భూమి గ్రామానికి చెందిన కొందరు సాగు చేస్తున్నారని ఇండ్ల పట్టాలు ఉన్న లబ్ధిదారులకు పొజిషన్ చూపించాలంటూ తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు భూమి రికార్డులు చూపించాలంటూ నినాదాలు చేశారు పట్టాలు పొందిన లబ్ధిదారులకు న్యాయం జరిగే వరకూ ధర్నాలు చేస్తామని ఆందోళన వ్యక్తం చేశారు అనంతరం తాసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చి వెళ్లిపోయారు ఈ విషయమై తాసిల్దార్ దత్తారెడ్డిని వివరణ కోరగా మర్పల్లి గ్రామ శివారులోని 151 సర్వే నెంబర్ సీలింగ్ భూమిగా రికార్డు లేదని పై అధికారులకు పంపించామని అన్నారు ఇప్పటికే ఈ భూమిపై కోర్టు స్టే ఉందని తెలిపారు. సీలింగ్ భూమి రికార్డులు పరిశీలించి తగు చర్య తీసుకుంటామని తెలిపారు.

## విమోచన దినోత్సవాన్ని అధికరికంగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/చేర్యాల:** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేపీ 25 ఏళ్లుగా పోరాడుతోందని,. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బిజెపి చేర్యాల మండల అధ్యక్షుడు వడ్లొండ సంజీవులు గౌడ్ డిమాండ్ చేశారు. చేర్యాల మండల కేంద్రంలోని తమశీల్ధార్‌కు పార్టీ నాయకులతో కలసి బిజెపి చేర్యాల మండల అధ్యక్షుడు వడ్లొండ సంజీవులు గౌడ్ వినతి పత్రం అందించారు. సంజీవులు మాట్లాడుతూ, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన యోధుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ సాయుధ పోరాట స్మృతి చిహ్నాలు బైరాన్‌పల్లి, కూటిగల్ లాంటి పోరాటాల ఖిల్లాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి, పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని, తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో పొందపరచాలని కోరారు. గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించలేదని విమర్శించారు. కర్ణాటక, మహారాష్ట్ర, తదితర రాష్ట్రల్లో అధికారికంగా నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు.

## కొమురవెల్లి మల్లన్న హుండీ ఆదాయం రూ.74.52 లక్షలు



**ప్రజాపక్షం/కొమురవెల్లి :** కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో బుధవారం (16092026) హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి కే. సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మొత్తం 63 రోజుల పాటు భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా , రూ.74,52,087 లక్షల నగదు ఆదాయం సమకూరినట్లు అధికారులు వెల్లడించారు. హుండీ ద్వారా 32 గ్రాముల మిశ్రమ బంగారం మరియు 3 కిలోల 200 గ్రాముల మిశ్రమ వెండి., 31 విదేశీ కరెన్సీ నోట్లు లభించినట్లు తెలిపారు. హుండీ లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు శివ రామ కృష్ణ భజన మండలి సమితి సేవా సభ్యులు పాల్గొన్నారు. భక్తులు స్వామివారిపై విశ్వాసంతో సమర్పించిన కానుకలను దేవస్థాన అధికారులు పర్యవేక్షణలో లెక్కించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కే.సుధాకర్ రెడ్డి, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ పీ.విజయలక్ష్మి, దేవాలయ సహాయ కార్యనిర్వహణాధికారి బుద్ధి శ్రీనివాస్, పర్యవేక్షకులు ఎన్.చంద్రశేఖర్, దేవస్థాన సిబ్బంది, అర్చకులు, పోలీస్ సిబ్బంది, ఎస్‌బీఐ బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరిలో సమగ్ర సస్యరక్షణతో పురుగు నివారణ



**ప్రజాపక్షం/కౌడిపల్లి :** వరి పంటలో పురుగుల ఉధృతిని ముందుగానే గుర్తించి, సమర్థవంతంగా నియంత్రించేందుకు సమగ్ర సస్యరక్షణ పద్ధతులను రైతులు అవలంబించాలని వ్యవసాయ శాఖ మండల అధికారిని స్వప్న జాదవ్ సూచించారు. వ్యవసాయ శాఖ, ఆత్మ సంయుక్త ఆధ్వర్యంలో నాగ్సాన్పల్లి గ్రామంలో వరి పంటలో సమగ్ర సస్యరక్షణపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. కౌడిపల్లి రైతు వేదికలో నిర్వహించిన ఆర్పీఎల్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా వరిలో సమగ్ర పురుగుల యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా పొలంలో ఫరోమోన్ ఉచ్చులను ఏర్పాటు చేసే విధానం, వాటి వినియోగం, ప్రయోజనాలను అధికారులు ప్రత్యక్షంగా వివరించారు. వరి పంటను ఆశించే కాండం తొలిచే పురుగు తదితర కీటకాలను ముందుగానే గుర్తించేందుకు ఫరోమోన్ ఉచ్చులు ఉపయోగపడతాయని తెలిపారు. పొలంలో ఉచ్చులను సరైన ఎత్తులో, సరైన ప్రదేశంలో ఏర్పాటు చేయడంతో పాటు నిర్ణీత వ్యవధిలో ల్యూర్‌ను మార్చాలని సూచించారు. ఉచ్చుల్లో చిక్కిన పురుగులను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ వాటి ఉధృతిని అంచనా వేసుకోవాలని రైతులకు వివరించారు.

## పాపన్నపేట1104 విద్యుత్ యూనియన్ సబ్ డివిజన్ అధ్యక్షులుగా ఎండీ.సమీర్

**ప్రజాపక్షం/పాపన్నపేట :** పాపన్నపేట విద్యుత్ సబ్ డివిజన్ 1104 యూనియన్ ఎన్నికలు బుధవారం రోజు పాపన్నపేట మంజీరా గార్డెన్స్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల సమక్షంలో నిర్వహించారు. పాపన్నపేట సబ్ డివిజన్ అధ్యక్షులుగా ఎండీ.సమీర్ (ఏఎల్ ఎం,పాపన్నపేట), ఉపాధ్యక్షులుగా పి.రవీందర్(ఆర్టిజన్, పాపన్నపేట), కార్యదర్శిగా ఆర్.పనిందర్, ఏఎల్ఎం, పెద్దశంకరం పేట), అదనపు కార్యదర్శిగా కే.మోహన్, ఆర్టిజన్, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ సర్కిల్ నాయకులు న్యాత ప్రసాద్, విఠల్, కామారం శ్రీనివాస్, టేశీనివాస్ సంగయ్య, డి.శివరాం నాయక్, రవీందర్ గౌడ్, గంట సుదీర్, ప్రశాంత్, ఎండీ.యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య అందించాలి సర్పంచ్ పర్వీన్ సుల్తానా



**ప్రజాపక్షం/రే-గోడుః** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య వసతులు ఉన్నాయని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పర్వీన్ సుల్తానా అన్నారు బుధవారం రేగోడు ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాల లోని విద్యార్థులకు యూనిఫామ్ లను అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ చోటు మియా ఉప సర్పంచ్ ధనలక్ష్మి కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మల్లికార్జున్ హెచ్ఎం సుశీల చంద్రశేఖర్ అనూష ఉపాధ్యాయులు సంతోష్ కుమార్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తాం....



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ః** తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రాగానే సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కప్పర ప్రసాద్ అన్నారు. బుధవారం బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ తో కలిసి బిజెపి పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వస్తే సెప్టెంబర్ 17న అధికారికంగా విమోచన దినోత్సవంగా జరుపుతామని మాట ఇచ్చిన కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు అధికారంలోకి వచ్చాక మాట తప్పినారని మండిపడ్డారు.ఈ రెండు పార్టీలు తెలంగాణలో రజాకారుల మోచేతి నీళ్లు తాగుతూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినందుకే విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించలేదని ఆరోపించారు.

## అంగన్‌వాడీలో పోషణ మాసం వారోత్సవాలు...



**ప్రజాపక్షం/సి-ద్దిపేట అర్బన్ః** సిద్దిపేట అర్బన్ మండలం బక్రి చెప్యాల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషణ మాస వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు అవగాహన కల్పించడం కోసం బాలామృతంతో వంటకాలు చేసి పిల్లలకు తినిపించారు. బాలా మంది తల్లులు లేనిపోని అపోహలతో బాలామృతాన్ని పిల్లలకు ఆహారంగా ఇవ్వటంలేదని, బాలామృతంలో పిల్లల ఎదుగుదలకు కావాల్సిన పోషకాలు లభిస్తాయని తల్లులందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ పద్మ,ఆశా వర్కర్స్,గర్భవతులు,బాలింతలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మనోహరాబాద్ మండల పరిధిలో విద్యారంగంలో విశేష ప్రతిభ కనబరిచిన ఉత్తమ ఉపాధ్యాయులకు బుధవారం ఘన సన్మానం నిర్వహించారు.మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన ప్రతిభావంతులైన ఉపాధ్యాయులను ఎంఈఓ వెంకటస్వామి గౌడ్,స్థానిక సర్పంచ్ అనుష లు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల కృషి ఎంతో ప్రశంసనీయమన్నారు.విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణను నేర్పిస్తూ వారి భవిష్యత్‌కు బలమైన పునాది వేయాలని సూచించారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తించి సత్కరించడం ద్వారా మరింత బాధ్యతతో పని చేసేందుకు ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు.